ప్రజాశక్తి

బుధవారం 27 డిసెంబరు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

విజయవాడ ధర్నా చౌక్‌లో మున్సిపల్ కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న కె.ఉమామహేశ్వరరావు; నిరసనలో సిహెచ్.బాబూరావు (కింద)

నిరసనల హోరు

- మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభం
- వేలాది మందితో కార్మికుల ధర్నా

ధర్నా చౌక్‌లు వివిధ సంఘాల ఆందోళనలతో దద్దరిల్లుతున్నాయి. సమ్మెలతో అట్టుడుకుతున్నాయి. భారీ నిరసనలు, కార్మికుల నినాదాలతో హోరెత్తుతున్నాయి. ఒక పక్క 15 రోజులుగా అంగన్వాడీ వర్కర్లు సమ్మె చేస్తుండగా, మరోపక్క సమగ్ర శిక్ష ఉద్యోగులు ఏడు రోజులుగా సమ్మెకు దిగారు. తాజాగా మంగళవారం నుండి మున్సిపల్ కార్మికులు కూడా నిరవధిక సమ్మెకు దిగారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రూ.26 వేల వేతనం చెల్లించాలని, రద్దు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో కార్మికులు సమ్మెకు పూనుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ, కొండపల్లి, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరుల్లో సమ్మె ప్రారంభమైంది. విజయవాడలో సుమారు 5 వేల మంది వివిధ విభాగాల కార్మికులు తెల్లవారుజాము నుండే సమ్మెను ప్రారంభించారు. దీంతో పలుచోట్ల పారిశుధ్య పనులు స్తంభించాయి. మంచినీటి సరఫరా, డ్రైనేజీ, పార్కులు ఇతర విభాగాల కార్మికులు సమ్మెలో భాగస్వాము లయ్యారు. వెహికల్ డిపో కార్మికుల సమ్మెతో పారిశుధ్య వాహనాలు నిలిచి పోయాయి. సమ్మెలో భాగంగా ధర్నా చౌక్‌లో వేలాదిమంది కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సిఐటియు, సిపిఎం నేతలు పాల్గొని మద్దతు తెలిపారు. వీటికితోడు పెన్షనర్ల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వైఖరికి నిరసనగా మంగళవారం ప్రభుత్వ పెన్షనర్లు ఆందోళన నిర్వహించారు. ఇలా కార్మికుల ఆందోళనలతో ధర్నా చౌక్‌లు అట్టుడుకుతున్నాయి. అయినా రాష్ట్ర ప్రభుత్వంలో చలనం రావడంలేదు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

విజయవాడ అజిత్‌సింగ్‌నగర్లో పోటీల ప్రారంభోత్సవంలో భాగంగా క్రికెట్ ఆడుతున్న కలెక్టర్ డిల్లీరావు

గూడూరు మండలం మల్లవోలులో పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి జోగి, కలెక్టర్ పి.రాజాబాబు

'ఆడుదాం ఆంధ్రా' ప్రారంభం

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. విజయవాడ అజిత్‌సింగ్ నగర్ మాకినేని బసవ పున్నయ్య మునిసిపల్ కార్పొరేషన్ మైదానంలో విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడా సంబరాలను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అంతర్జాతీయ అర్చరీ క్రీడాకారిణి, డిప్యూటీ కలెక్టర్ వెన్నం జ్యోతి సురేఖ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు తదితరులు హాజరయ్యారు. తొలుత ఎంకే బేగ్, శుభోదయ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అలాగే కృష్ణాజిల్లా గూడూరు మండలంలోని మల్లవోలు జిల్లా పరిషత్ హైస్కూల్లో క్రీడా పోటీలను మంత్రి జోగి రమేష్ కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి ప్రారంభించారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

(వార్తలు లోపలి పేజీల్లో)

విజయవాడలో మద్దతు తెలుపుతున్న మున్సిపల్ వర్కర్లు

మోత మోగించారు...

పళ్లాలు, గరిట్లతో అంగన్వాడీల నిరసన

మచిలీపట్నంలో జరిగిన నిరసనలో అంగన్వాడీలు

మరణంలోనూ వీడని 'పేగు బంధం'

- కామెర్లతో కుమారుడు మృతి
- జీర్ణించుకోలేక తుదిశ్వాస విడిచిన తల్లి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కొడుకు కామెర్లతో మృతిచెందగా, ఆ కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేని తల్లి కూడా గుండెపోటుతో చనిపోయిన సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామంలో జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం... షేర్ మహమ్మద్ పేట మోడల్ కాలనీకి చెందిన నల్లగొండ రమేష్ ఆర్‌టిసి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య తిరుపతమ్మ (35), కుమారుడు తిరుపతిరావు (21)తోపాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆటో డ్రైవరైన కుమారుడు నల్లగొండ తిరుపతిరావుకు ఇటీవల కామెర్లు సోకాయి. జగ్గయ్యపేట ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నా తగ్గకపోవడంతో మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. తిరుపతిరావు అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మరణించాడు. కొడుకు మరణవార్త తెలుసుకున్న తల్లి నల్లగొండ తిరపతమ్మ గుండెపోటు వచ్చింది. దీంతో ఆమెను జగ్గయ్యపేటలోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించింది. ఒకే ఇంట్లో కుమారుడు, తల్లి ఒకేసారి మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

ఈ ఉద్దానం సంగతేంటి ?

ఎ.కొండూరు మండలంలో విజృంభిస్తున్న కిడ్నీ వ్యాధి
15 తండాల్లో 414 మంది రోగులు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలోని ఏ కొండూరు మండలంలో మరో ఉద్దానంలా మారింది. ఈ మండలంలో మూత్ర పిండాల వ్యాధులు తాండవం చేస్తున్నాయి. వందల సంఖ్యలో ఈ వ్యాధుల బారిన పడుతున్నారు. అందులో దీర్ఘ కాలిక కిడ్నీ వ్యాధుల (సికెడి)తో ఇబ్బందులు పడుతున్న వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటోంది. జిల్లాలోని రెడ్డిగూడెం, తిరువూరు మండలాల్లో ఇదే వ్యాధితో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ రెండు మండలాలను మించి ఏకొండూరు మండలంలో కిడ్నీ బాధితుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్న వారందరూ గిరిజనులే కావడం గమనార్హం. ఇటీవల చేపట్టిన జగనన్న సురక్ష కింద ఏ కొండూరు పరిధిలో 13,500 మందికి స్క్రీన్ టెస్టులు నిర్వహించారు. వీరిలో 414 మంది క్రానిక్ కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. బాధితులంతా ఏకొండూరు మండలంలోని 15 గిరిజన తండాలకు చెందిన వారు కావడం గమనార్హం. ఏ.కొంకూరు మండలంలో దాదాపు 15 వరకు గ్రామాలున్నాయి. ఈ మండలం మొత్తం జనాభా 52,298 మంది. అందులో గిరిజన జనాభా అధికంగా ఉన్నారు. మండలంలోని 15 గిరిజన తండాల్లో 14,440 మంది జనాభా ఉన్నారు. ఇదిలా ఉంటే బాధితులైన ఈ 414 మందిలో సీరమ్ క్రియాటిన్ లెవల్స్ ప్రమాద కరంగా ఉన్నాయి. దాదాపు 226 మంది రోగుల్లో 1.5 నుంచి 2.0 వరకు సీరమ్ క్రియాటిన్ స్థాయిలు ఉన్నాయి. 125 మందిలో సీరమ్ క్రియాటిన్ 2.1 నుంచి 3.0 మధ్యలోను, 45 మందిలో 3.1 నుంచి 5.0 వరకు ఉన్నాయి. వీరు కాకుండా మరో 18 మందిలో 5.1కి మించి సీరమ్ క్రియాటిన్ స్థాయిలు ఉన్నాయి. మరో వైపు 414 మంది రోగుల్లో 186 మంది వైద్య చికిత్సలు తీసుకుంటున్నారు. 24 మంది పేషెంట్లలో రోగం ముదరడంతో డయాలిసిస్ దశలో ఉన్నారు. ప్రస్తుతం వీరికి జిల్లాలోని వివిధ ఆసుపత్రుల్లో

(మిగతా 6లో)

ఎ.కొండూరు మండలంలో కిడ్నీ బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ తదితరులు (పాతచిత్రం)

మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభం

వేలాది మందితో ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రూ.26 వేల వేతనం చెల్లించాలని, రద్దు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారు. విజయవాడలో సుమారు 5 వేల మంది వివిధ విభాగాల కార్మికులు తెల్లవారుజాము నుండే సమ్మెను ప్రారంభించారు. దీంతో పలుచోట్ల పారిశుధ్య పనులు స్తంభించాయి. మంచినీటి సరఫరా, డ్రైనేజీ, పార్కులు ఇతర విభాగాల కార్మికులు సమ్మెలో భాగస్వాములయ్యారు. వెహికల్ డిపో కార్మికుల సమ్మెతో పారిశుధ్య వాహనాలు నిలిచిపోయాయి. సమ్మెలో భాగంగా ధర్నా చౌక్‌లో వేలాదిమంది కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సిఐటియు, సిపిఎం నేతలు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ నిరుపేదలు, బలహీన వర్గాలు, మహిళలు అత్యధికంగా ఉన్న మున్సిపల్, అంగన్వాడీ, ఆశా తదితర కార్మిక సంఘాలతో చర్చించడానికి పేదల ప్రతినిధిగా చెప్పుకునే ముఖ్యమంత్రి ఎందుకు ముందుకు కావడంలేదని ప్రశ్నించారు. కార్పొరేట్లు, సినీ దర్శకులతో చర్చలు జరుపుతున్న సిఎం జగన్ ఆందోళన చేస్తున్న కార్మికులతోగానీ, సంఘాలతోగాని చర్చించే తీరిక, శ్రద్ధ లేకుండా పోయిందన్నారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇచ్చిన హామీల అమలుకు కార్మికులు పోరాట బాట పట్టారన్నారు. ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులను దేవతలుగా పొగిడారని, నేడు దయ్యాలుగా చూస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెల్లో పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదన్నారు. కార్మికుల జీవితాలతో ఆటలాడితే సహించేదిలేదన్నారు. ఇప్పటికైనా సిఎం జోక్యం చేసుకుని కార్మికులు, సంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేకపోతే మున్సిపల్ కార్మికులు ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటారని హెచ్చరించారు. ఈ ఆందోళనలో

నందిగామ

సిఐటియు రాష్ట్ర నాయకులు కె.ధనలక్ష్మి, యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, యూనియన్ నగర అధ్యక్షులు జ్యోతిబాసు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నందిగామలో విధులు బహిష్కరించి నిరసన ప్రదర్శన చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి గాంధీ సెంటర్, మెయిన్ బజార్ మీదుగా చీపురు, పొలుగులు, పారలు పట్టుకొని నిరసన ప్రదర్శన చేశారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, అన్ని విభాగంలో పనిచేసే కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సయ్యద్ ఖాసిం, సిఐటియు చందర్లపాడు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నందిగామ కార్యదర్శి దాసవరపు సైదా, తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మున్సిపల్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ కోసం మంగళవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల మాట్లాడారు. **తిరువూరు :** తిరువూరు నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులు సిఐటియు అధ్వర్యంలో సమ్మె బాటపట్టారు. కార్యాలయం ముందు దీక్ష నిర్వహించి తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

విజయవాడ

జగ్గయ్యపేట

తిరువూరు

ఇబ్రహీంపట్నం

దీక్షా శిబిరాన్ని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు బి.అర్.తులసీరావు, పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు ఎస్వీ.భద్రం, ఎంఅర్ పిఎస్ నాయకులు ఎం.గో పాల్, కె.ప్రసన్న సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న సమ్మెలో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీలో టెంట్ ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో గాంధీ బొమ్మ వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్, ఎఐసిటియు నాయకులు జి ప్రసాద్ మాట్లాడారు.

ఎంఎల్ఎ టికెట్ నాదే : జగన్మోహన్‌రావు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ ఎంఎల్ఎ టిక్కెట్ సిఎం జగన్ తనకే కేటాయిస్తారనే నమ్మకం తనకు ఉందని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం నందిగామ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆదిష్టానం సూచనల మేరకు నడుచు కుంటానని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏ పార్టీలో నైన ఎంఎల్ఎ సీట్లు మార్పులు, సర్దుబాట్లు ఉంటాయని, కొంతమంది తన సీటు మారుస్తున్నారని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, పుకార్లు, షికార్లు చేయటం అర్ధ రహితమన్నారు.

1న జీతాలివ్వకుంటే ఆందోళన

ప్రజాశక్తి- నందిగామ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఉపాధ్యా యులు, ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లించాలని, పిఎఫ్, ఏపీజీఎల్ఐ, పి.ఆర్.సి- డిఏ అరియర్లు ,సరెండర్ లీవులు తదితర ఆర్థిక బకాయిలు విడుదలకై దశల వారి గా పోరాటాలు చేస్తామని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నందిగామ ఎంఎల్ఎ మ్నొండితోక జగన్ మోహన్‌రావు కు వినతిపత్రం అందజేశారు. నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్ రావు కు మెమోరండం అంద జేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులతో మాట్లాడుతూ ఉద్యోగులు కు ఇవ్వవలసిన బకాయిలను వెంటనే ఇప్పించుటకు తమ వంతు ప్రయత్నం చేయాలని జిల్లా కార్యదర్శి బొద్దుకోలు రమణయ్య కోరారు.

28న దేవస్థానంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క వార్షిక బహిరంగ వేలం పాటలు భక్తుల తలనీలాలు పోగు చేసుకునే హక్కు లైసెన్సు, యాత్రికులు సమర్పించు పాలు, బియ్యం, నెయ్యి వగైరాలు పోగు చేసుకునే హక్కు లైసెన్స్, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనే హక్కు లైసెన్స్, దేవస్థానం ప్రాంగణంలో యాత్రికుల ఫొటోలు తీసుకొను హక్కు లైసెన్సుకు ఈ నెల 28న ఉదయం11 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయసహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డి.శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షలు

ప్రజాశక్తి- విజయవాడ : రెగ్యులర్, హెచ్.ఆర్ పాలసీ అమలు, ఉద్యోగ భద్రత కోసం సమ్మె చేస్తున్నారని వారిని వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన ఎన్ సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. 6 రోజులుగా ఎస్ ఎస్ ఏ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం చర్చలకు పిలవకపోవడం బాధాకరం అన్నారు. సమగ్ర శిక్షా పరిధిలో పనిచేస్తున్న మండల విద్యాశాఖా కార్యాలయం లో పనిచేస్తున్న సి.ఆర్.ఎం.టి లు (CRPS), డేటా ఎంట్రీ ఆపరేటర్స్. ఎం.ఐ. ఎస్ కోర్డినేటర్స్, మండల లెవెల్ అకౌంటెంట్స్, మెసెంజర్స్,

నందిగామలో

సహిత విద్యా రిసోర్స్ పర్సన్స్ (IERP), భవిత ఆయ, ఫిజియోతెరపిస్టులు, హై స్కూల్స్ మరియు అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లో పనిచేస్తున సమస్యలు పరిష్కరించాలని కోరారు.**నందిగామ :** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నందిగామ ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఉద్యోగులు రిలేనిరాహార దీక్షలు కొనసాగాయి. సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రిలేనిరాహార దీక్షలకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, నాయకులు సంఘీభావం తెలిపారు. పెరిగిన నిత్యావసర, రవాణా, పెట్రోల్ ధరలకు అనుగుణంగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మత్తులు

జగ్గయ్యపేట: నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రహదారులకు ఆర్.అండ్.బి అధికారులు విస్తృతంగా మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, భారీ వాహనాల రాకపోకలతో పలు రహదారులపై గుంతలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు అధికారులు తారుతో నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలు పూడ్చేందుకు మరమ్మత్తు పనులు చేపట్టారు. జగ్గయ్యపేట పట్టణంతోపాటు చిల్లకల్లు నుండి వత్సవాయి వరకు ఏర్పడ్డ గుంతలను ఇప్పటికే పూర్తి చేశారు.

28న సాంస్కృతిక కళా వైభవం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సాంస్కృతిక కళా వైభవం నిర్వహిస్తున్నట్లు అమెరికా తెలుగు సంఘం ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ మీడియా కన్వీనర్ భాను ప్రకాష్ స్వర్గం తెలిపారు. అంతరించిపోతున్న భారతీయ సంప్రదాయ కళలను పరిరక్షిం చేందుకే ఆట ఆధ్వర్యంలో ఈ కళ వైభవం నిర్వహించనున్నట్లు తెలిపారు. బందర్ రోడ్‌లోని బాలోత్సవ్ భవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కళా వైభవం పోస్టర్ ఆవిష్కరించారు. అమెరికా తెలుగు సంఘం ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్, మీడియా కన్వీనర్ భాను ప్రకాష్ మాట్లాడుతూ ఆట ఆధ్వర్యంలో ప్రతి ఏడాది పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని చెప్పారు. కూచిపూడి, భరతనాట్యం, ఫోక్ డ్యాన్స్‌లు కళా వైభవంలో ప్రదర్శిస్తారని వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు జోగి రమేష్ కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు, మల్లాది విష్ణుతో పాటు పలువురు ప్రముఖులు విచ్చేయనున్నారని తెలిపారు. కళా ప్రియులందరు ఈ కళా వైభవంలో పాల్గొనాలని ఆయన కోరారు. అనంతరం ఆట విజయవాడ నిర్వాహకులు నరసింహారావు మాట్లాడుతూ అమెరికా తెలుగు సంఘం భారతీయ సంప్రదాయాలను పరిరక్షించడానికి సాంస్కృతిక కళా వైభవం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎ.శేషుబాబు, బుద్ధ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పలుచోట్ల రంగా వర్ధంతి

ప్రజాశక్తి, వన్ టౌన్ : 51 డివిజన్లో కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ కార్యాలయం వద్ద స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 35వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ రాధా,రంగా అభిమాన సంఘం ఆధ్వర్యంలో దివంగత వంగవీటి రంగా 35 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. **జగ్గయ్యపేట:** కోదాడ రోడ్డులో గల శ్రీకష్ణదేవరాయ సేవా సమితి ఆధ్వర్యంలో వైసిపి యువజన నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు ప్రభుత్వ ఆస్పత్రిలో బాలింతలకు, రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట మండలంలోని సత్తుపల్లి రోడ్డులో ఉన్న రంగా విగ్రహం దగ్గర నివాళులర్పించి పట్టణ కాపు సంఘం, అభిమానులు సానుభూతి పరులు ఆడప శ్రీనివాసరావు తోట కిషోర్ అభినేని మల్లి రామారపు విందు ఏర్పాటు చేశారు. మండలంలోని సత్తుపల్లి రోడ్‌లో ఉన్న రంగా విగ్రహానికి తిరువూరు శాసన సభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి నివాళులర్పించారు. **నందిగామ :** జనసేన ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్‌లో అన్నదానం


వన్‌టౌన్‌లో

విస్సన్నపేటలో

నిర్వహించారు. **అజిత్ సింగ్ నగర్ :** తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజవర్గం మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పేదలకు పండ్లు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. **కంచికచర్ల :** నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు రంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. **మైలవరం :** వైసిపి కార్యాలయంలో నాయకులు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి రంగాకు నివాళులర్పించారు.

ఉత్తమ బ్రాండ్‌గా రైనాక్స్ పిర్ యాక్టివ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అగ్రికల్చరల్ సైన్సెస్ కంపెనీ ఎఫ్ఎంసి ఇండియా సంస్థ నిర్వహిం చిన సదస్సులో రైనాక్స్ ఫిర్ యాక్టి వ్‌కు ఉత్తమ బ్రాండ్‌గా ఎంపికైందని సంస్థ ఇన్‌ఛార్జి ఎం.ఎస్. ప్రభుకు మార్ ఒక ప్రకట నలో తెలిపారు. ప్రముఖ క్రిమి నియంత్రణ సాం కేతిక సంస్థ రైనాక్స్ పిర్ యాక్టివ్ బ్రాండ్‌లను రూపొం దించి నట్లు తెలిపారు. ఇది ఇటీ వల జరిగిన అగ్రి సదస్సు 2023లో ప్రదర్శించి మంచి గుర్తిం పు దక్కించుకుందని తెలి పారు. ది టైమ్స్ గ్రూప్, ది ఎకనామిక్ టైమ్స్ ఎడ్జ్, నిర్వహించిన సర్వేలో కూడా రైనాక్స్ పిర్‌కు మంచి గుర్తింపు లభించిందని తెలిపారు.

గుడివాడలో...

మచిలీపట్నంలో...

ఉయ్యూరులో...

మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రారంభం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కృష్ణాజిల్లా గౌరవాధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల కనీస వేతనాలు, ఉద్యోగాలు రెగ్యులర్ చేయలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక నగరపాలక సంస్థ వద్ద కార్మికులు సమ్మెకు దిగారు. కార్మికులకు సుబ్రమణ్యం మద్దతు తెలిపి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ అధికారంలోకి రాగానే ఆరు నెలల్లో రెగ్యులర్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తానని వాగ్దానం చేసి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీ అమలు కాని పరిస్థితి నెలకొందన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనికొండ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతున్న తరుణంలో కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం, గ్రాడ్యుటిని అమలు చేయాలని, క్లాప్ డ్రైవర్లకు నెలకు రూ.18,500 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.జయరావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు తాడిశెట్టి వెంకటేశ్వరావు, కమిటీ సభ్యులు రెడ్డి నాగబాబు, విజయ, తాడిచెట్టి పెద్దింట్లమ్మ, జూటూరి శ్రీనివాసరావు, బత్రాజ్ సుబ్బారావు పాల్గొన్నారు.

గుడివాడ : పురపాలక సంఘ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ మంగళవారం సమ్మె చేపట్టారు. గుడివాడ మున్సిపల్ కార్యాలయం ముందు కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సమ్మెను సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో సీఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ధనాల సత్యనారాయణ, పురపాలక సంఘ పరిధిలోని కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

ఉయ్యూరు: మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాజేష్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తాత్సారం వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్యదర్శి వి.చింతయ్య, అధ్యక్షులు బి.రామయ్య, కమిటీ సభ్యులు కోటమ్మ దుర్గారావు, సుజాత, దుర్గమ్మ, శేఖర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వంద మందికి అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవా భవనంలో యలమంచిలి గోపిచంద్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వంద మందికి దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, క్లబ్ ప్రతినిధులు చాపరాల రాజా, చాపరాల బాలాజీ, పరంధామయ్య, జంగం మోహన్‌రావు, పోలవరపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విధ్వంస పాలన

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

ప్రజాశక్తి-ఉయ్యూరు: రాష్ట్రంలో విధ్యంస పాలన కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. ఉయ్యూరు మండలం ఆకునూరు సమీపాన అక్కినేని కన్వెన్షన్లో మంగళవారం పార్టీ జిల్లాస్థాయి బూత్ స్వశక్తికరణ సమాశంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పాలకులు అభివృద్ధికి తిలోదకాలిచ్చి కేవలం జేబులు నింపుకునే పనిలో ఉన్నారన్నారు. కృష్ణాజిల్లాలో నిమ్మకూరు దగ్గర రూ.350 కోట్లు కేంద్ర ప్రభుత్వ సహకారంతో బెల్ కంపెనీ నిర్మాణం సాగుతుందన్నారు. నాగాయలంక దగ్గర వెయ్యి కోట్ల రూపాయలతో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో డీఆర్డీయూ ఆధ్వర్యంలో మిస్సైల్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు గుర్తుచేశారు. మచిలీపట్నంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

రూ.570 కోట్లతో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి నిధులిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎంతమేర పూర్తిచేసి పేదలకు ఇచ్చిందో ప్రజలు నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుకర్, జనరల్ సెక్రటరీ సాగి శివవిశ్వనాథరాజు, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజాబాబు, జిల్లా ఇన్చార్జ్ కపర్ది, జనరల్ సెక్రటరీ మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు దివి చిన్మయ పాల్గొన్నారు.

గూడూరులో...

అవనిగడ్డలో...

పమిడిముక్కలలో...

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలంలోని మల్లవోలు జిల్లా పరిషత్ హైస్కూల్లో క్రీడా పోటీలను మంత్రి జోగి రమేష్ కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి ప్రారంభించారు. కృష్ణాజిల్లా బ్రాండ్ అంబాసిడర్, జల క్రీడలలో జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన నాగాయలంక ప్రాంతానికి చెందిన క్రీడాకారిణి నాగిడి గాయత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వి.జ్యోతిబసు, ఝాన్సీ లక్ష్మి, నాగేశ్వర్ నాయక్, ముదిగొండ ఫణి ధూర్జటి, గూడూరు ఎంపీడీవో సుబ్బారావు, తహసిల్దార్ విజయ ప్రసాద్, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన రావు, జెడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, మల్లవోలు గ్రామ సర్పంచ్ సాంబయ్య పాల్గొన్నారు. **చల్లపల్లి:** చల్లపల్లి ఎస్.ఆర్.వై.ఎస్.పీ హైస్కూల్లో క్రీడా పోటీలను అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఈవో మాధవేంద్రరావు పాల్గొన్నారు. **గుడివాడ:** గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో పోటీలను ఆర్డీవో పద్మావతి ప్రారంభించారు. క్రీడాజ్యోతిని జాతీయ కోకో క్రీడాకారిణి కుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డిఎస్పి శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ వి మురళీకష్ణ, కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాటశాలలో గ్రామ సర్పంచ్ మేడేపల్లి రవి కుమార్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్, పి.ఎ.సి.యస్. చైర్మన్ దుగ్గిరాల శేషగిరిరావు, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తహశీల్దారు అబ్దుల్ రెహమాన్ మస్తాన్ పాల్గొన్నారు. **పమిడిముక్కల:** పమిడిముక్కల మండలంలోని తాడంకి ఉన్నత పాఠశాలలో క్రీడలను పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంపాల ధనలక్ష్మి, ఏనుగ మస్తానరావు, కంబపు రాంబాబు పాల్గొన్నారు. **పెదపారుపూడి:** ఎలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను ఎంపీపీ గోగం సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలగల పద్మ, ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, తాసిల్దార్ వి నాగభూషణం పాల్గొన్నారు. **అవనిగడ్డ:** మండల పరిధిలోని పులిగడ్డ గురుకుల పాఠశాల వద్ద ఆర్డీవో వాణితో కలిసి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సుమతీదేవి, పులిగడ్డ పిచ్చే శ్వరరావు, గ్రామ సర్పంచ్ దాసరి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని వాలంటీర్ల వినతి

ప్రజాశక్తి-గన్నవరం: వాలంటీర్లకు నెలవారీ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ముస్తాబాదలో పంచాయతీ అధికారులకు వాలంటీర్లు వినతిపత్రం సమర్పించారు. వాలంటీర్లను స్వచ్ఛంద సేవకులుగా కాకుండా కాంట్రాక్టు ఉద్యోగులు వలే గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సచివాలయం స్టాఫ్ వలే తమను కూడా రెగ్యులర్ చేయాలని, వాలంటర్ వ్యవస్థ ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని అన్నారు. 27, 28 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే సమ్మెలో వాలంటీర్లు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యరాజ్, మౌనిక, శివరావు పాల్గొన్నారు.

పింఛను మంజూరు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మండలంలోని కళాస్ మాలపల్లి గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలు ఒంపుగాని విజయలక్ష్మికి పెన్షన్ మంజూరు కాకపోవడంపై వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సేలం ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఎండిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ విషయంపై అనేక మార్లు కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగామని, డ్వాక్రా పీడీని, సివిల్ సప్లై అధికారులను పెన్షన్ మంజూరు చేయాలని చెప్పినప్పటికీ నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. స్థానిక జడ్పిటిసి జొన్నల రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో స్వర్ణలత తాసిల్దార్ కార్యాలయానికి బాధితులను తీసుకెళ్లి పెన్షన్ మంజూరు చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. అధికారులు విజయలక్ష్మికి పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు అంబటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా ఎంపికైన నవీన్‌కు అభినందన

ప్రజాశక్తి-మోపిదేవి: కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించనప్పటికీ స్వయంకృషితో అనుకున్న లక్ష్యాన్ని సాధించిన గోవాడ నవీన్ నేటి యువతకు స్ఫూర్తి అని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ పేర్కొన్నారు. ఏపీపీఎస్సీలో ఎస్సైగా ఎంపికైన మోపిదేవికి

చెందిన గోవాడ నవీన్‌ను మంగళవారం ఆయన ఇంటికెళ్లి అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ జీవితంలో అనుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించడానికి అనేక మార్గాలు, అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మెరుగు సురేష్, జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: జిల్లాలో 1.50 లక్షల మంది పాడి రైతులకు 14.41 కోట్ల బోనస్‌ను కృష్ణా మిల్క్ యూనియన్ అందజేసిందని యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు తెలిపారు. మండలంలోని విన్నకోట పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో నాలుగు మాసాలకు బోనస్ పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 95 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.72,520 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ, సంఘ అధ్యక్షులు శాయిన హరిప్రసాద్, సూపర్‌వైజర్ చొప్పకట్ల వరప్రసాద్, కోటి పాల్గొన్నారు.

సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

దేవినేని ఉమా

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: ప్రజలు ఆదుకోమని వేడుకుంటుంటే జగన్ ఆటలాడుకుందాం అంటున్నాడు అని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం అన్నారు. 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతులు భూములను బీడు పెట్టుకొని ఇబ్బంది పడుతున్నారు. ఎన్నికలు వచ్చాయి కాబట్టి ఒక 100 కోట్లు ఖర్చుపెట్టి క్రీడాకారులను ఉద్ధరించామని గొప్పలు చెప్పుకోవడానికేనా ఈ హడావుడి అన్నారు. గత15 రోజులుగా అంగన్వాడీ ఆయాలు, టీచర్లు ఉద్యమం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు 34 వేల ఎకరాల్లో అభివద్ధి చేస్తే దాన్ని మూలన పడేశారని విమర్శించారు.

ఇవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలోని తెల్లవరపల్లి గ్రామంలో ఇవిఎంలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బూత్ నెంబర్ 151, 152లలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయల నాగమణి సురేష్, ఎంపిటిసి చాట్లమణి, ఎ.స్.ఒ దయానంద్, వీఆర్వో పార్థసారథి, బి ఎల్ఒ సునీత, గ్రామస్తులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి ఇద్దరు మృతి

ప్రజాశక్తి విస్సన్నపేట : రోడ్డుపక్కన ఉన్న హెచ్చరిక బోర్డును ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... నందిగామ నుండి మండలంలోని మోతేరావుపేట గ్రామంలోకి బైక్‌పై ముగ్గురు వ్యక్తులు వెళ్తుండగా అదుపు తప్పి గ్రామ ప్రధాన ద్వారం వద్ద ఉన్న హెచ్చరికబోర్డును ఢీకొన్నారు. దీంతో సిరిగుండ్ల నిఖిల్ (23) అక్కడికక్కడే మృతిచెందాడు. కలగరకు చెందిన వాసం దిలీప్ (26) తీవ్రగాయాల పాలయ్యాడు. స్థానికులు చికిత్స నిమిత్తం విజయవాడ అను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి, భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కె.వి. టీచర్స్ కాలనీ ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా క్రింద తెలియపరచిన ప్రాంతములలో ఈ నెల 27వ తేదీ బుధవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు టీచర్స్ కాలనీ, హెచ్.ఐ.జి కాలనీలలో (2గంటలు) విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. వినియోగదారులు సహకరించాలని బి.వి.సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

దుర్గమ్మ దర్శనానికి ప్రముఖులు

వెండి కవచం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయానికి మంగళవారం టిటిడి మాజీ చైర్మన్ వై. వి సుబ్బారెడ్డి దంపతుల వారు విచ్చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు , కార్యనిర్వాహణాధికారి కే. ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ చైర్మన్, కార్యనిర్వాహనాధికారి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు చిత్రపటం అందజేశారు. అనంతరం కండవల్లి, పెరవలి (మ), తూర్పు గోదావరికి చెందిన భూపతి రాజు వరాహ వెంకట సూర్య నారాయణ రాజు, హైమావతి సూర్యకుమారి దంపతుల వారు వైవి.సుబ్బారెడ్డి చేతుల మీదుగా ఆలయంలోని క్షేత్ర పాలక అభయాంజనేయ స్వామి వారికి బంగారు కవచం, మకర తోరణం, అపరాజిత దేవి అమ్మవారికి వెండి కవచం ఇతర పూజా సామాగ్రిని అందజేశారు. తిరుపతికి చెందిన నగరం అమర్ వై.వి.సుబ్బారెడ్డి చేతుల మీదుగా వద్ధులు, వికలాంగులకు, చంటి బిడ్డల సౌకర్యార్థం టాటా కంపెనీకి చెందిన రెండు వ్యాన్లు దేవస్థానానికి బహూకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు ఆలయానికి విచ్చేయగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.

దుర్గమ్మ గిరి ప్రదక్షణ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, దుర్గమ్మ ఆలయం ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా ఉదయం లోకకళ్యాణార్థం, భక్త జనశ్రేయస్సుకు, ధర్మప్రచారం నిమిత్తం కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లుకు ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆధ్వర్యంలో ఆలయ వైదిక సిబ్బంది పూజలు నిర్విహించి, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు , కార్యనిర్వాహనాధికారి కె.ఎస్.రామరావుచే గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

'ఆడుదాం ఆంధ్రా' ప్రారంభం

ఎన్‌టిఆర్ జిల్లాలో 1.17 లక్షల మంది రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్ : ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. విజయవాడ అజిత్‌సింగ్ నగర్ మాకినేని బసవ పున్నయ్య మునిసిపల్ కార్పొరేషన్ మైదానంలో విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడా సంబరాలను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అంతర్జాతీయ అర్చరీ క్రీడాకారిణి, డిప్యూటీ కలెక్టర్ వెన్నం జ్యోతి సురేఖ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు తదితరులు హాజరయ్యారు. తొలుత ఎంకే బేగ్, శుభోదయ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి, అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం శాసనసభ్యులు మల్లాది విష్ణు జాతీయ పతాకాన్ని, జ్యోతి సురేఖ వీఎంసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆడుదాం ఆంధ్రా మస్కట్‌ను ఆవిష్కరించి.. అంతర్జాతీయ క్రీడాకారిణి జ్యోతి సురేఖ, జాతీయ క్రీడాకారులు ఆర్.రాంబాబు తదితరుల భాగస్వామ్యంతో క్రీడా జ్యోతిని వెలిగించారు. 2023 ఆడుదాం ఆంధ్రా క్రీడలు ప్రారంభమయ్యాయంటూ శాసనసభ్యులు ప్రకటించి, గాల్లోకి బెలూన్లు వదిలారు. జ్యోతి సురేఖ క్రీడాకారులతో క్రీడా స్ఫూర్తి ప్రతిజ్ఞ చేయించిన అనంతరం సచివాలయాలకు స్పోర్ట్స్ కిట్లను అతిథులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులు ప్రసంగం అనంతరం రూ.32 లక్షలతో ఆధునికీకరించిన బ్యాడ్మింటన్ ఇండోర్ మైదానాన్ని ప్రారంభించి....ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 10 వరకు జరిగే క్రీడల్లో పాల్గొనేందుకు జిల్లాలోని 605 సచివాలయాల పరిధిలో దాదాపు 1.17 లక్షల మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ విభాగాల్లో 11 వేలకు పైగా టీమ్‌లు ఆడనున్నాయని వెల్లడించారు. మూడు వారాల పాటు సచివాలయ స్థాయిలో పోటీలు జరగనున్నట్లు తెలిపారు. ఎంఎల్ఎ విష్ణు మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో 96 సచివాలయాల పరిధిలో 20,888 మంది రిజిస్టర్ చేయించుకున్నారంటే ఈ పోటీలు ఎంత ప్రతిష్టాత్మకమైనవో.. పెద్దవో తెలుస్తోందన్నారు. విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగ అభివద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అమలుచేస్తున్న పథకాలను, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రతిభను చాటిచెప్పేందుకు ఇదో మంచి వేదిక : వన్నెం జ్యోతి సురేఖ

అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారిణి వన్నెం జ్యోతి సురేఖ మాట్లాడుతూ ఔత్సాహిక క్రీడాకారులు తమ ప్రతిభను చాటిచెప్పేందుకు ఆడుదాం ఆంధ్రా గొప్ప వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన టాలెంట్ సెర్చ్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గెలుపోటములు సహజమని, క్రీడాకారులు ఆసక్తితో, కష్టపడి ప్రాక్టీస్ చేస్తూ క్రీడా పోటీల్లో పాల్గొంటే విజయాలు వాటంతటవే వస్తాయని జ్యోతి సురేఖ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా క్రీడల అభివద్ధి అధికారి ఎస్ఏ అజీజ్, విఎంసి అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి, డీఈవో సీవీ రేణుక, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, కార్పొరేటర్లు సుల్తానా, ఎ.విజయలక్ష్మి, ఇ.దేవి, తిరుపతమ్మ, జానారెడ్డి, వి.రమాదేవి పాల్గొన్నారు. **కంచికచర్ల :** క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకై రాష్ట్ర ప్రభుత్వం "ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. కంచికచర్ల మండలం గండేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం ఆడుదాం - ఆంధ్ర క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్, ఖోఖో, కబడ్డీ క్రీడాకారులకు అవసరమైన 5.09 లక్షల స్పోర్ట్స్ కీట్లను ప్రతి సచివాలయానికి ప్రభుత్వ సరఫరా చేసిందని.. 34.19 లక్షల మంది క్రీడాకారులు పలు విభాగాల్లో పోటీపడేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొక్కా రవి కుమార్, ఉప సర్పంచ్ బెల్లంకొండ సుబ్బారావు, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, ఎంపిడిం కె.శిల్ప, ఇఒఆర్డీ శ్రీనివాస్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు **మైలవరం :** మైలవరంలో లక్కిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం ఆడదాం ఆంధ్ర పోటీలను ఎంపీడీవో లక్ష్మి కుమారి ప్రారంభించారు. ఆయా సచివాలయాల పరిధిలో పేర్లు నమోదు చేసుకున్న క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారన్నాని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి తిరుపతిరావు, ఎంపీపీ లక్ష్మీ ప్రసన్న రాణి స్థానిక ప్రజాప్రతితులు, అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం, నాగులూరు హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మల్లాది రాణి ,మండల పార్టీ అధ్యక్షులు బోలగాని తిరుపతి రావు, వైస్ ఎంపీపీ -1 చాట్ల రాబర్ట్ ,ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి, ఎపిఎం శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శి డా. రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** మండలంలో 'ఆడదాం ఆంధ్ర'ను తిరువూరు ఎంఎల్ఎ కొక్కిలిగడ్డ రక్షణ నిధి స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, కెడిసిసి డైరెక్టర్ భూక్యరాణి, ఎంపిపి పిల్లి మెరిసే రాజేష్, గ్రామ సర్పంచి సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు, జేఏసీ చైర్మన్ అనుమోలు శివ బాజీ, పట్టణ వెసిపి అధ్యక్షులు ఎన్.వి.కుటుంబరావు, ఎంపీడీవో వెంకటరమణ, ఎంఇఒ సుధాకర్, ఇఒ మురళి, హెచ్ఎం ప్రసాద్, గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, పీడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ, చందర్లపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్రా' పోటీలను నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు మంగళవారం ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా 45 రోజుల పాటు క్రీడల నిర్వహణ ఉంటుందని తెలిపారు. అనంతరం క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడి, ఉత్సాహపరిచి మాట్లాడారు. **తిరువూరు :** తిరువూరు, రూరల్‌లో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా పోటీలు మంగళవారం తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెవెన్యూ డివిజన్ అధికారి మాధవి, నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరి బాయితో కలిసి పోటీలు ప్రారంభించారు. మల్లెలో ఎంపిడిఒ నాగేశ్వరరావు ప్రారంభించారు. **జగ్గయ్యపేట:** మండలంలోని గౌరవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర యువ నాయకులు సామినేని ప్రసాద్ బాబు ప్రారంభించారు. గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం ఏ కాలనీ క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్రాకొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు ప్రారంభించారు. కొండపల్లి మున్సిపాలిటీ ఏ కాలనీ గ్రౌండ్ నందు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న ప్రారంభించారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఏ.కాలనీ నందు క్రికెట్, బ్యాట్మెంటన్, కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. **వీరులపాడు :** జుజ్జూరు పాఠశాలలో "ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కొద్దిసేపు క్రికెట్, వాలీబాల్ ఆటల్లో పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** రాష్ట్ర ప్రభ్యుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం నాడు పశ్చిమ నియోజకవర్గంలోని కెబిఎన్ కాలేజ్‌లో ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావు లంఛనంగా ప్రారంభించి క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేసి వాలీబాల్ ఆడి యువకులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, కె బి ఎన్ కాలేజ్ ప్రిన్సిపల్ నారాయణ రావు, కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు, యలకల చలపతిరావు పాల్గొన్నారు.

విజయవాడ, అర్బన్, ఒన్‌టౌన్ : విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని మూడు నియోజకవర్గాల్లో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ తూర్పు నియోజకవర్గానికి సంబంధించి గుణదలలోని బిషప్ గ్రేసీ స్కూల్‌లో, సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి, జిల్లాస్థాయిలో పోటీలు సింగ్‌నగర్ బసవ పున్నయ్య స్టేడియంలో, పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి కెబిఎన్ కళాశాలలో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 33 వేల రిజిస్ట్రేషన్లు వచ్చాయన్నారు. ఇవే కాకుండా 4,500 టీమ్‌లను ఏర్పాటు చేశారని, ఇప్పటికీ రిజిస్ట్రేషన్‌కు అవకాశాలు ఉన్నాయన్నారు. ఆన్ ద స్పాట్ కూడా రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమం నుండి 5912 మంది యువకులు, 3957 మంది యువతలు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈకార్యక్రమాల్లో ఆడుదాం ఆంధ్ర బ్రాండ్ అంబాసిడర్ ఇంటర్నేషనల్ ఆర్చరీ ప్లేయర్ జ్యోతి సురేఖ, నేషనల్ ఫుట్బాల్ ప్లేయర్ మౌనిక పాల్గొన్నారు. తూర్పు నియోజకవర్గంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా పాల్గొన్నారు.

విజయవాడలో కిట్లు పంపిణీ

వన్‌టౌన్ కెబిఎన్‌లో

నందిగామ


విస్సన్నపేట

జగ్గయ్యపేటలో

ఇబ్రహీంపట్నంలో

మచిలీపట్నంలో...

అవనిగడ్డలో...

బంటుమిల్లిలో...

ఖాళీ ప్లేట్లతో అంగన్‌వాడీల నిరసన

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వివిధ రూపాల్లో నిరసన కొనసాగించారు. పలుచోట్ల ఖాళీ ప్లేట్లతో వినూత్నంగా నిరసన తెలిపారు.

గన్నవరంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): అంగన్వాడీలకు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో చేపట్టిన సమ్మె మంగళవారానికి 15వ రోజుకు చేరుకుంది. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.కనకారావు, జె.లెనిన్‌బాబు మద్దతు తెలిపి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోరాటానికి సంఘీభావ నిధి కింద రూ.5 వేలు అంగన్వాడి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధ్యక్ష కార్యదర్శులు నాంచారమ్మ, రెజీనా రాణి, లక్ష్మి, అంజలి, విజయశ్రీ, సీతారత్నం, రత్నకుమారి, సుజాత, సౌజన్య, స్వర్ణలత పాల్గొన్నారు. **గన్నవరం:** అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో ఇంటింటికి వెళ్లి డప్పు కొట్టి జగన్ మోసం గురించి చెబుతాం.. అంటూ ఖాళీ ప్లేట్లను మోగిస్తూ అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట జరిగిన కార్యక్రమం అనంతరం బుద్ధవరం రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి సంఘం నాయకులు రమాదేవి, సాంబ, బేబీ, సిఐటియు నాయకులు కే.వెంకటేశ్వరరావు, బేతా శ్రీనివాసరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడు ప్రాజెక్టు ఆఫీస్ ముందు ఇసుక తింటూ నిరసన తెలిపారు. సీఐటీయూ కృష్ణాజిల్లా అధ్యక్షులు రవి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పాడ త్రిమూర్తులు, తాడంకి నరేష్, కంకిపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు నళినికుమారి, ప్రసన్న, కనకరత్నం, విజయలక్ష్మి కాలేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. **పామర్రు:** సమ్మెకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు వేము పెదబాబు, పామర్రు మండలం మిడ్ డే మీల్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వరూపరాణి మద్దతు తెలిపారు. అనంతరం అంగన్వాడీలు పామర్రు ఎన్టీఆర్ సర్కిల్ నందు గరిటెలతో పళ్లాలను మోగిస్తూ ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే ఉమారాణి, పద్మజ, సువర్ణలత, వాణి, ఊర్మిళ, నాగ సావిత్రి, సిఐటియు నాయకులు ఓ గంగాధర్. ముళ్లపూడి విల్సన్, కె నాగభూషణం, డి.రఘునాధరావు తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి:** ఐసిడిఎస్ ఆఫీసు నుండి లక్ష్మీపురం సెంటర్ వరకు ప్రదర్శనగా వచ్చి లక్ష్మీపురం సెంటర్లో మానవహారంగా ఏర్పడ్డారు. ఖాళీ ప్లేట్లను మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మాజీటీ శివ శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి ధనశ్రీ, జిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొడ్డు నాగరాజు పాల్గొన్నారు. బంటుమిల్లి తాసిల్దారు మొరల సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. **ఉంగుటూరు:** డిప్యూటీ తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ సీనియర్ నాయకులు కోటేశ్వరమ్మ, చంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అంగన్‌వాడీలకు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గోవా గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, సిపిఎం నాయకులు బండి ఆదిశేషు, ధోని, సహదేవుడు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు నిర్మల, జ్యోతి, ఏ నాగమణి, గాదె సుశీల, కే పాములమ్మ పాల్గొన్నారు. **గుడివాడ:** గుడివాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీలు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు ప్లేటులను మోగిస్తూ వినూత్న ప్రదర్శన చేశారు. కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, జిల్లా కమిటీ సభ్యులు బి.వి.శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రేపాని కొండ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ధనాల సత్యనారాయణ, ముత్యాల ఏడుకొండలు, ఆకుల వెంకట నరసింహారావు ఎర్రంశెట్టి దుర్గాప్రసాద్, బత్తిన సత్యనారాయణ, కస్తూరి రమేష్ మద్దతు తెలిపారు. **మొవ్వ:** అంగన్వాడీ సిబ్బంది న్యాయమైన సమస్యలను ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కషి చేస్తానని పామర్రు శాసనసభ్యులు కైలే అనీల్ కుమార్ హామీ ఇచ్చారు. మొవ్వ సిడిపిఓ కార్యాలయం ఎదుట కంచాలు మోగిస్తూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీ సిబ్బంది శిబిరాన్ని సందర్శించిన ఎంఎల్‌ఏ కైలే అనీల్ కుమార్‌కు వినతిపత్రం అందించి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవ పరిస్థితిని ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్లి న్యాయమైన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం.రత్నకుమారి మద్దతు తెలిపారు. మాజీ ఎంపిపి తాతా నారాయణరావు సంఘీభావం తెలిపి రెండు వేల రూపాయలు ఆర్థిక తోడ్పాటు అందించారు. సిఐటియు నాయకులు కరీముల్లా పాల్గొన్నారు.

గుడివాడలో...

కంకిపాడులో...

మొవ్వలో ఎంఎల్ఏకు వినతి

పామర్రులో...

ఉంగుటూరులో...

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని, గత ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో చేపట్టిన సమ్మె మంగళవారానికి ఏడో రోజుకు చేరుకుంది. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.కనకరావు, జె.లెనిన్‌బాబు సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ డిమాండ్స్‌ను పరిష్కరించుకోవాలని సూచించారు. పని గంటలతో సంబంధం లేకుండా వెట్టిచాకిరీ చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం బానిసల కన్నా హీనంగా చూస్తుందని మండిపడ్డారు. ప్రజా ఉద్యమాలకు ఏ ప్రభుత్వమైనా దిగిరాక తప్పదని, ఉద్యోగులు ఐక్యంగా ఉదమాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని ఉద్యోగులకు అందజేశారు. సమస్యల పరిష్కారానికి వివిధ రంగాల కార్మికులు ఆందోళన బాట పట్టారని, ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనసేన నియోజకవర్గ ఇంఛార్జి బండి రామకృష్ణ, నగర ఇంఛార్జి గడ్డం రాజు, బిటిఎ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కైతేపల్లి దాస్, కృష్ణాజిల్లా అధ్యక్షులు తాత సూరిబాబు సంఘీభావం తెలిపారు. అనంతరం ర్యాలీగా వెళ్లి గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.పోతురాజు, ఎస్.శివ నాగరాజు, సంఘ కోశాధికారి ఎం.ప్రశాంతి, నాగార్జున , మచిలీపట్నం టౌన్ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఒ.వి.నాగేంద్రరావు, అవనిగడ్డ మండల అధ్యక్షులు దేవేందర్రావు, ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణచంద్రరావు, పెదపారుపూడి మండల అధ్యక్షుడు కె.శేషగిరి, కోశాధికారి వై.సుధాకర్, అడ్వకేట్ కన్వీనర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

గజ వాహనంపై వెంకటేశ్వరుడు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి గజ వాహనంపై విహరించారు. అష్టమ బ్రహ్మోత్సవాలు మంగళవారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి, భూదేవి సహితంగా గజ వాహనంలో డోకిపర్రు గ్రామంలో విహరించారు. సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పివి కృష్ణారెడ్డి, సుధారెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమాల్లో నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ, పి నాగిరెడ్డి, ప్రసన్న దంపతులు పాల్గొన్నారు.

శిరీషకు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి: రామానగరం దళితవాడకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కొల్లూరి శిరీష మృతదేహాన్ని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ మంగళవారం సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకుని ఆమె భర్త మోహనరావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, టీడీపీ నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, నిడమానూరి దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

పింఛనుదారుల మానవహారం

ప్రజాశక్తి - విజయవాడ : అల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు ఎపిఆర్‌పిఎ కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో మంగళవారం పెన్షనర్లు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. తమ డిమాండ్ల సాధనకు ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి ఎపిఆర్‌పిఎ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.అజయకుమార్, అధ్యక్షులు ఎన్‌ఎ శాస్త్రి మాట్లుడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇపిఎఫ్ఒ వద్ద లక్షల కోట్ల రూపాయలు పోగు బడ్డాయన్నారు. వాటిని పెన్షనర్ల సంక్షేమానికి కాకుండా కార్పొరేట్ శక్తులకు తరలించాలని కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. మళ్లీ మోడీ అధికారంలోకి వస్తే చట్టాలన్నింటిని మార్చేసి ఏక పక్షంగా నిర్ణయాలు తీసుకొని పెన్షనర్లుకు అన్యాయం చేస్తారని ఆందోళన వెలిబుచ్చారు. అందువల్ల వచ్చే ఎన్నికల్లో మోడీని గద్దెదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు మద్దతు

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్వాడీ వర్కర్ల సమ్మె మరింత ఉధృతమైంది. మంగళవారం విజయవాడ ధర్నా చౌక్‌లో అంగన్వాడీలు పళ్ళాలు, గరిట్లతో మోత మోగించి ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీల సమ్మె మంగళవారం 15వ రోజుకు చేరుకుంది. ధర్నా చౌక్‌లో ఆందోళన శిబిరం వద్దకు ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబురావు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే.సుబ్బారావమ్మ, ఇతర నేతలు సుప్రజ, గజలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ 15 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం పేద మహిళా కార్మికుల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తెలుపుతోందన్నారు. ప్రభుత్వ నిరంకుశ, మొండి వైఖరికి అద్దంపడుతోందన్నారు.

పనులు పూర్తి చేయని కాంట్రాక్టు ఏజెన్సీకి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎంఎల్ఎ మల్లాది విష్ణు మంగళవారం సత్యనారాయణపురంలో అమృత్ వన్ పథకం ద్వారా నిర్మిస్తున్న సంపు పనులను పరిశీలించారు. సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైనా నిర్మాణ పనులను మూడు వారాల్లో పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. అనంతరం జివిఆర్ నగర్ లో సంపు నిర్మాణ పనులు గడువు లోపు పూర్తి చేయనందున ఆ సంపు నిర్మాణ పనులు తీసుకున్న కాంట్రాక్ట ఏజెన్సీకి జరిమానా విధించాలని ఆదేశించారు.

ఈ ఉద్దానం సంగతేంటి ?

(మొదటి పేజీ తరువాయి)

డయాలిసిస్ చేస్తున్నారు. వీరిలో 11 మంది రోగులకు ఏ.కొండూరులో ఏర్పాటు చేసిన డయాలిసిస్ సెంటర్‌లో డయాలిసిస్ చేస్తున్నారు. మరో ఆరుగురు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలిసిస్ చికిత్సలు చేయించుకుంటున్నారు. తిరువూరులో ఒకరికి డయాలిసిస్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల మూలంగా ఈ రోగులకు ఇతర అనారోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి. దాదాపు 18 మంది రోగులు హైపర్ టెన్షన్ (హెచ్‌టిఎన్)తోను, 104 మంది షుగర్ (డిఎం) సమస్యతోను, మరో 55 మంది పేషెంట్లు రెండు సమస్యలతోనూ బాధపడుతున్నారు.

సీరమ్ క్రియాటిన్ స్థాయి	రోగులు
1.5 - 2.0	226
2.1 - 3.0	125
3.1 - 5.0	045
5.1 ఆపైన	018

మాజీ ఎంఎల్ఎ నాసర్‌వలి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : షేక్ నాసర్‌వలి సామాన్య కుటుంబం నుంచి వచ్చి పెద్దగా చదువు లేకపోయినా ప్రజల మనిషిగా ఉండి ప్రజాప్రతినిధిగా ఎదిగారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ కొనియాడారు. సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ శాసనసభ్యులు నాసర్‌వలి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. కష్ణలంక చలసానినగర్‌లో సిద్దెం కష్ణారెడ్డి భవన్ వద్ద మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ వ్యవస్థాపక దినోత్సవాల్లో మొదటి కార్యక్రమంగా నాసర్‌వలి విగ్రహాన్ని ఆవిష్కరించటం ఆనందంగా ఉందన్నారు. సామాన్య కార్యకర్తగా పనిచేస్తూ అతిపెద్ద మెజార్టీతో కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారని, ఆ తర్వాత 28వేల ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారని గుర్తుచేశారు. కుటుంబ సభ్యులు కూడా కమ్యూనిస్టు పార్టీ కోసం పనిచేసేలా తీర్చిదిద్దారని తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ ఓట్లు, సీట్లు చూడకుండా ప్రజలపక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. పార్టీ నగర నాయకులు సంగుల పేరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కె.రామకృష్ణ

ఎపిపిఎస్‌సి డిపార్టుమెంట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈనెల 27 నుంచి జనవరి 3వ తేదీ వరకు (డిసెంబర్ 31, జనవరి 1 మినహా) ఎపిపిఎస్‌సి నిర్వహించే నవంబర్ - 2023 సెషన్ డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి ఇంతియాజ్ బాషా తెలిపారు. అలాగే జనవరి 4న జరిగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకుల పరీక్షలకు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణపై ఆయన ఎపిపిఎస్‌సి, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు 3,034 మంది, పాలిటెక్నిక్ అధ్యాపక పరీక్షలకు నలుగురు హాజరుకానున్నట్లు వెల్లడించారు. విజయవాడ కొత్తపేట రాఘవరెడ్డి వీధిలో పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కండ్రికలోని అయాన్ డిజిటల్ జోన్‌లో షిఫ్టల వారీగా పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షల కోఆర్డినేటింగ్ అధికారిగా డీఆర్‌వో వ్యవహరిస్తారని తెలిపారు. పర్యవేక్షణ అధికారులను కూడా నియమించినట్లు తెలిపారు.

CHANGE OF NAME

I, SREENIVASA RAO GONELA, S/o Naga Raju, residing at H.No. 19-38, Near Bharath Center, Nandigama-521185. Have changed my father's name to **GONELA NAGARAJU,** Vide Affidavit Dated 26-12-2023, Nandigama for passport correction.

CHANGE OF NAME

I, SREENIVASA RAO GONELA, S/o Dhana Lakshmi, residing at H.No.19-38, Near Bharath Center, Nandigama-521185. Have changed my mother's name to **GONELA DHANALAKSHMI,** Vide Affidavit Dated 26-12-2023, Nandigama for passport correction.

IN THE COURT OF THE PRI. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
S.O.P.NO.45/2023

Between:
1. Gurram Anudeep
2. Medam Srilatha Alekya
3. Nukala Anusha .. Petisioners 1 to 3

AND

NIL ... Respondents

పై నెంబరు ఎస్.ఓ.పి.న చనిపోయిన గుర్రం ప్రేమ్‌నాథ్ గారికి వారు కట్టిన రిలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ పాలసీ ద్వారా వారి మరణానం తరము రావాల్సిన పాలసీ మొత్తమునకు గాను పిటీషనర్స్ తీసుకొనుటకు వారసత్వ సర్టిఫికెట్ కోరుచూ పై పిటీషన్‌ను దాఖలు చేసికొనియున్నారు. సదరు ఎస్.ఓ.పి.లో కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పబ్లికేషన్ ఆర్డరు చేయుచూ ది.22-01-2024న ఉదయం గం.10.30 ని.లకు వాయిదా వేసియున్నారు. సదరు ఎవరికైననూ అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనవలెను.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది.22-01-2024

బొద్దుల సాయిప్రసాద్, అడ్వకేట్
డి.నెం.12-13-8, బొద్దుల సుబ్బారావు సందు,
అబ్దుల్ ఖాదర్ వీధి, ఇస్లాంపేట,
విజయవాడ-520001. సెల్: 9848469696

IN THE HON'BLE COURT OF THE ADDL. FAMILY JUDGE AT : VISAKHAPATNAM
F.C.O.P. 811/2023

Between:
Smt. Vaddi (Korukonda) Mounika ...Petitioner
And
Sri Vaddi Sai Nithin ...Respondent

NOTICE

To, The Respondent :
Sri Vaddi Sai Nithin,
S/o. V. Venkata Ramana, Hindu, aged 28 years, Occupation : Software Employee, R/at D.No.5-74, Near JNNURM Colony, Jakkampudi, Krishna District - 520 012.

Please take notice that the above FCOP.811/2023 filed by the petitioner against the respondent for maintenance under Section 125 of Criminal Procedure Code and the matter stands posted to **10-01-2024** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **10-01-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
Ramprasad Mohanty,
Advocate, Visakhapatnam,
Cell: 90522 76362.

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా కోర్టు వారి సముఖమునకు
A.S.No.56/2023

Between:
చావా రమేష్ బాబు ...అప్పిలెంటు

And

1. నాదెళ్ళ శీతా రావమ్మ, (Died)
2. నాదెళ్ళ వెంకట రత్నం
3. నాదెళ్ళ విష్ణు వర్ధన్
4. పర్చూరి వసుదా దేవి
5. గుత్తా శ్రీనివాసరావు S/o బాలకృష్ణారావు
6. గుత్తా బాబు రాజేంద్ర ప్రసాద్ S/o శ్రీనివాసరావు
7. గుత్తా వెంకటేశ్వరరావు S/o శ్రీనివాసరావు
9. గుత్తా బాలకృష్ణమోహన్ S/o లేటు వెంకటరత్నం కానూరు Po విజయవాడ
8. గుత్తా సుగుణావతి (Died)
10. గుత్తా కృష్ణవేణి
11. గుత్తా పృద్వీసాయి
12. గుత్తా తన్వి
13. నూతక్కి సుధారాణి ...రెస్పాండెంట్లు

యీ అప్పీలు సమన్లు 5,6,7,9 రెస్పాండెంట్లకు పబ్లికేషను ద్వారా అమలు జరుగుటకు వాయిదా ది.12-01-2024 అయివున్నందున సదరు 5,6,7 మరియు 9 రెస్పాండెంట్లుకు అభ్యంతరము వున్నయెడల పై కోర్టు వారి యెదుట హాజరయి 10-30లగాయతు తెలియ పరుచుకోవలెను. లేనిచో పరోక్షమందు విచారించబడును.

//పై కోర్టువారి అనుమతితో//

విజయవాడ,
ది.16-12-2023

SISTLA HANUMATH PRASAD,
B.Com.,L.L.B.,
Advocate,
#29-27-16A, Suryanarayana Street,
Suryaraopet, Vijayawada-520002,
Cell:9949307875

Notice of the Day Fixed for Setting a Sale Proclamation
(O.21, R.66)
IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE:VIJAYAWADA
E.P.No.97/2020 in O.S.No.346/2009

Between
Pasumarthi Raja Gopala Rao ...Decreeholder
And
K.S.Rajendra Nair ...Judgment Debtor

To,
K.S.Rajendra Nair, S/o Late Sukukmaran, R/o.D.No.24-6-3, Opp.Sarada College, Beside BRTS Road, Gandhinagar, Vijayawada-20003

Whereas in the above-named suit, the decree-holder, has applied for the sale of below mentioned property through Auction on 02-01-2024 at 10-30 a.m., your appearance before the court either in-person or through an advocate. failing which the matter will be heard and determined setting the terms of the proclamation of sale in your absence.

SCHEDULE PROPERTY

An extent of 652.8 sq.yards of vacant site along with an extent of 4560 sq.ft., of R.C.C building therein bearing Door. No. 54-4/1-101, Assessment No.41402, Municipal Wards No:33/1, survey No.480, Plot No.25, Phase-II Jawahar Auto Nagar, within the Sub-registry Gundala being bounded by
EAST: Shed No.27, SOUTH: Shed No.24,
WEST: ROAD, NORTH: Shed No.26

(By order of this Hon□ble Court)

Vijayawada
Dt:15-12-2023

Advocate for Decreeholder
P.L.Prabhakar, M.A., L.L.B.,
Akula Sandhya,
Advocates, Vijayawada,
Cell No.9440138181, 9441239699.

Notice of the Day Fixed for Setting a Sale Proclamation
(O.21, R.66)
IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE:VIJAYAWADA
E.P.No.99/2020 in O.S.No.428/2009

Between
Pasumarthi Lakshmi Kumari ...Decreeholder
And
K.S.Rajendra Nair ...Judgment Debtor

To,
K.S.Rajendra Nair, S/o Late Sukukmaran, R/o.D.No.24-6-3, Opp.Sarada College, Beside BRTS Road, Gandhinagar, Vijayawada-20003

Whereas in the above-named suit, the decree-holder, has applied for the sale of below mentioned property through Auction on 02-01-2024 at 10-30 a.m., your appearance before the court either in-person or through an advocate. failing which the matter will be heard and determined setting the terms of the proclamation of sale in your absence.

SCHEDULE PROPERTY

An extent of 652.8 sq.yards of vacant site along with an extent of 4560 sq.ft., of R.C.C building therein bearing Door. No. 54-4/1-101, Assessment No.41402, Municipal Wards No:33/1, survey No.480, Plot No.25, Phase-II Jawahar Auto Nagar, within the Sub-registry Gundala being bounded by
EAST: Shed No.27, SOUTH: Shed No.24,
WEST: ROAD, NORTH: Shed No.26

(By order of this Hon□ble Court)

Vijayawada
Dt:15-12-2023

Advocate for Decreeholder
P.L.Prabhakar, M.A., L.L.B.,
Akula Sandhya,
Advocates, Vijayawada,
Cell No.9440138181, 9441239699.

Notice of the Day Fixed for Setting a Sale Proclamation
(O.21, R.66)
IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE:VIJAYAWADA
E.P.No.96/2020 in O.S.No.341/2009

Between
Pasumarthi Anasuya Devi ...Decreeholder
And
K.S.Purushotham Nair ...Judgment Debtor

To,
K.S.purushotham Nair, S/o Late Sukukmaran, R/o.D.No.24-6-3, Opp.Sarada College, Beside BRTS Road, Gandhinagar, Vijayawada-20003

Whereas in the above-named suit, the decree-holder, has applied for the sale of below mentioned property through Auction on 02-01-2024 at 10-30 a.m., your appearance before the court either in-person or through an advocate. failing which the matter will be heard and determined setting the terms of the proclamation of sale in your absence.

SCHEDULE PROPERTY

An extent of 652.8 sq.yards of vacant site along with an extent of 4560 sq.ft., of R.C.C building therein bearing Door. No. 54-4/1-101, Assessment No.41402, Municipal Wards No:33/1, survey No.480, Plot No.25, Phase-II Jawahar Auto Nagar, within the Sub-registry Gundala being bounded by
EAST: Shed No.27, SOUTH: Shed No.24,
WEST: ROAD, NORTH: Shed No.26

(By order of this Hon□ble Court)

Vijayawada
Dt:15-12-2023

Advocate for Decreeholder
P.L.Prabhakar, M.A., L.L.B.,
Akula Sandhya,
Advocates, Vijayawada,
Cell No.9440138181, 9441239699.

Notice of the Day Fixed for Setting a Sale Proclamation
(O.21, R.66)
IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE:VIJAYAWADA
E.P.No.98/2020 in O.S.No.424/2009

Between
Pasumarthi Lakshmi Kumari ...Decreeholder
And
K.S.Purushotham Nair ...Judgment Debtor

To,
K.S.purushotham Nair, S/o Late Sukukmaran, R/o.D.No.24-6-3, Opp.Sarada College, Beside BRTS Road, Gandhinagar, Vijayawada-20003

Whereas in the above-named suit, the decree-holder, has applied for the sale of below mentioned property through Auction on 02-01-2024 at 10-30 a.m., your appearance before the court either in-person or through an advocate. failing which the matter will be heard and determined setting the terms of the proclamation of sale in your absence.

SCHEDULE PROPERTY

An extent of 652.8 sq.yards of vacant site along with an extent of 4560 sq.ft., of R.C.C building therein bearing Door. No. 54-4/1-101, Assessment No.41402, Municipal Wards No:33/1, survey No.480, Plot No.25, Phase-II Jawahar Auto Nagar, within the Sub-registry Gundala being bounded by
EAST: Shed No.27, SOUTH: Shed No.24,
WEST: ROAD, NORTH: Shed No.26

(By order of this Hon□ble Court)

Vijayawada
Dt:15-12-2023

Advocate for Decreeholder
P.L.Prabhakar, M.A., L.L.B.,
Akula Sandhya,
Advocates, Vijayawada,
Cell No.9440138181, 9441239699.

రంగాకు ఘన నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి. వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి కార్యక్రమాన్ని చల్లపల్లి పడమర వీధిలోని జండా చెట్టు సెంటర్ వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. రంగా అభిమానులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెండు వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నెరుసు సత్యనారాయణ, పసుపులేటి సాయి చందు, రామిశెట్టి కష్ణమూర్తి, ఆళ్ల భాను, ఆళ్ల నాగు, పులిబండ్ల మెహర్, పర్తిపాటి రామకష్ణ, షేక్ అబ్దుల్ రెహ్మాన్, జీబు శశి, కోసూరు సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు. **గుడివాడ:** బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేసి స్వార్ధ రాజకీయాలకు బలైన

అవనిగడ్డలో...

వంగవీటి రంగా ఆదర్శనీయులని టిడిపి ఇన్చార్జ్ వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం రంగా వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలో బైక్ ర్యాలీని జనసేన ఇంచార్జ్ బోరగడ్డ శ్రీకాంత్‌తో కలిసి వెనిగండ్ల రాము ప్రారంభించారు. పలు వార్డులలోని రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అట్లూరి బసవ పున్నయ్య కళ్యాణమండపంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివరావు, కాంచనపల్లి సుబ్రహ్మణ్యం, నల్లగంచు రాంబాబు, సుంకర గాంధీ, కదం శ్రీను, సమ్మెట బ్రహ్మాజీ, మానం రమేష్, అల్లాడ శ్రీనివాస్, పోలాసి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక శరత్ థియేటర్లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, ఎంవీ నారాయణరెడ్డి, గొర్ల శ్రీను పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్:** మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, బండి రామకష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మచిలీపట్నం నియోజవర్గ టిడిపి కార్యాలయంలో వంగవీటి మోహన్ రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. ఈ కార్యక్రమంలో బాబా ప్రసాద్, గడ్డం రాజు, ఇలియాస్ బాషా, పివి ఫణికుమార్ పాల్గొన్నారు. 43, 40 డివిజన్లలో యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, నాగేశ్వరావు పాల్గొన్నారు. **మోపిదేవి:** కోసూరువారిపాలెంలో రంగా విగ్రహానికి ఎంపీటీసీ సభ్యులు సహకా వెంకట రాజేశ్‌బాబు, కోసూరు శివనాగమల్లేశ్వరరావు నివాళులర్పించారు. **గూడూరు:** గూడూరు గ్రామ గాంధీబొమ్మ సెంటర్లో రంగా విగ్రహానికి జోగి రాజీవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు

మచిలీపట్నంలో...

గుడివాడలో...

సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు , సర్పంచ్ లింగం విజయకుమార్, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ తలుపుల వెంకటకృష్ణ పాల్గొన్నారు. **పెడన:** పట్టణంలోని తొమ్మిదవ వార్డులోని తోటమాలలోని రంగా గారి విగ్రహం విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. **పమిడిముక్కల :** పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏనుగ మస్తానరావు, కంబపు రాంబాబు, మేరుగ లక్ష్మి, కోడిపోయిన కోటేశ్వరరావు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** నాగాలంకలోని ప్రధాన సెంటర్లో శ్రీకష్ణదేవరాయ రాయల్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అక్షయ ఫౌండేషన్ ఎండి మాదివాడ వెంకటకృష్ణ పాల్గొన్నారు. వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు రంగాకు నివాళులర్పించారు.

విద్యార్థినికి సన్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన నాగాయలంక జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కొక్కిలిగడ్డ విన్ని నాయుడును శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు పాఠశాల నాయుడు ఘనంగా సత్కరించారు. మంగళవారం శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు న్యాయవాది దామెర్ల నాగరాజు చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్యామ్ కిషోర్ మాట్లాడుతూ సిమ్మింగ్ లో మంచి ప్రతిభ కనబరిచి మెడల్ సాధించడంతోపాటు ఢిల్లీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనే అర్హత సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఖర్చుల నిమిత్తం బాలికకు ఐదు వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, గుడివాక రామాంజనేయులు, ప్రకాష్, పప్పుశెట్టి శ్రీను, తుంగల నరేష్, కోటేశ్వరరావు, కొమ్ము వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ ఏలూరు రోడ్డులోని నాయస్థానముల సముదాయం ముందు కొనసాగిస్తున్న న్యాయవాదుల రిలే నిరాహాదీక్ష మంగళవారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సోగాని రామబ్రహ్మం, వైవి తిరుపతి, దగాని సత్యనారాయణ, లేళ్ల బాబు రాజేంద్రప్రసాద్, ఉప్పల కోటేశ్వరరావు, పసుపులేటి భాను కిరణ్, మన్నేపల్లి నాగేశ్వరరావు, కట్టా రాంబాబు, అప్పికట్ల నాగేశ్వరరావు, పోలగాని రామ్మోహన్‌రావు రిలే నిరాహార దీక్షలో పాల్గొని నిరసన తెలియజేశారు.

సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం: పేదల పక్షాన నిలబడి పోరాటం చేసేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఐ గన్నవరం సమితి కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు. మంగళవారం సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గన్నవరం కార్యాలయంలో సీనియర్ నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరావు ఎర్రజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ ప్రజలకు కష్టాలు, కన్నీళు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, భవానీప్రసాద్, రేమల్లి రాజేష్, ఎన్ శంకరవు శేషగిరిరావు, కిరణ్, కమల్ రాజు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** పేదలకు అండదండగా నిలిచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసేది ఎర్రజెండాయేనని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి

గుడివాడలో...

గూడపాటి ప్రకాష్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరు రోడ్‌లోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చింతలూరు సత్యనారాయణ, రైతు నాయకులు గుడిపూడి బాబురావు, సభ్యులు డి.రామకృష్ణ, మేడేపల్లి సుధాకర్, రమేష్, గాంధీ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **కలెక్టరేట్ (కృష్ణా):** సిపిఐ పోరాటపటిమ భావిభారత పౌరులకు స్ఫూర్తిదాయకమని సిపిఐ కృష్ణాజిల్లా కార్యదర్శి టి.తాతయ్య అన్నారు. మంగళవారం కామ్రేడ్ శ్రీహరిరావు భవనంలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాటంలో సిపిఐ ముందుంటుందని, ఈ పోరాట పటిమవల్లే కార్మికులకు, కర్షకులకు అనేక లాభాలు చేకూరాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి లింగం ఫిలిప్, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, కె. గగన్, మోదుమూడి నాగరాజు, పి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పైడమ్మ జాతర ప్రారంభం

ప్రజాశక్తి-పెడన: గ్రామ దేవత అయిన శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా మంగళవారం ప్రారంభమైంది. మచిలీపట్నంలోని నిజాంపేట లో ఉన్న పోతురాజు ఆలయం నుంచి వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాసు నందన రావు మరియు కుటుంబ సభ్యులతో పెడనలోని పాతపేట అమ్మవారి ఆలయానికి తీసుకొచ్చారు. పేద పండితులు, మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. బుధవారం అమ్మవారికి కుంభాభిషేకం నిర్వహించినట్లు ఆలయ ఈవో వివరించారు. అలాగే అమ్మవారి పుట్టినిల్లు అయిన పదకొండవ వార్డు కాపుల వీధిలో నుంచి 11 సిడిబండ్లతో వేడి నైవేద్యాలతో అంగరంగ వైభవంగా కొత్తపేటలో ఏం చేసి ఉన్న పైడితల్లి ఆలయానికి చేరుకోనున్నారు. ఈ ఊరేగింపుకు పెడనా కామా జిల్లాలోని నలుములల నుండి భక్తులు ఉన్నట్లు వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

డ్రైనేజీ బాగు చేయాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు: రోడ్డు మీద పారుతున్న డ్రైనేజీ నీటిపారుదలకు మార్గం చూపించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అజ్మీరా వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని లంకపల్లి గ్రామంలో దళితవాడకు వెళ్లే రహదారిపై డ్రైనేజీ నీటిని పరిశీలించారు. పాదచారులకు వాహనదారులకు అసౌకర్యంగా ఉందని గ్రామంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యాల పాలవడానికి అవకాశం ఉందని అన్నారు. తుపాను రావడం పోవడం జరిగి 20 రోజులు గడిచిన లంకపల్లి గ్రామంలో డ్రైనేజీ నీరు పోవడం ఆగలేదని దీనికి పరిష్కారం చూపవలసిన బాధ్యత అధికారులు ప్రజాప్రతినిధులపై ఉందని తక్షణమే స్పందించి సమస్య పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జయరాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గూడూరు: టిడిపి మండల అధ్యక్షుడు పోతన స్వామినాయుడు సమక్షంలో పెడన నియోజకవర్గం ఇన్చార్జి కాగిత కృష్ణప్రసాద్ నాయకత్వంలో కోకానారాయణపాలెం గ్రామం నుండి వైసిపి చెందిన పుల్లేటి ఉమా, ఉపసర్పంచి కటికల నాగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచి చిగురుశెట్టి నరసింహారావుతో పాటు 45 మంది మంగళవారం టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో పోతన స్వామి, గోపి నాగబాబు, ఎన్ ఏ బేగ్, బొర్రా శ్రీను, మునగాల భాస్కర్, చోడగం శ్రీను, కాట్రగడ్డ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'భవిష్య'కు ఆచార్య దేవ బిరుదు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నానికి చెందిన రచయిత, వ్యాఖ్యాత భవిష్య ఆచార్యకు దేవ బిరుదుతో పాటు జీవన సాఫల్య పురస్కారం అందుకున్నందుకు స్థానిక సాహితీ సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా గణపవరం లోని రుద్రరాజు ఫౌండేషన్ వారు మంగళవారం నాడు అక్కడ ఏర్పాటు చేసిన ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్‌విఎస్ రాజు అమృతోత్సవ సభలో భవిష్యకు బిరుదునిచ్చి సత్కరించారు.సాహితీ సాంస్కృతిక రంగానికి విశేషమైన సేవలందిస్తున్నందుకు భవిష్య ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రచయితలు ఆమెకు అభినందనలు తెలిపారు.

ఎంఎల్‌ఎకు యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఉపాధ్యాయులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఒకటో ఏదీనే జీతాలు చెల్లించాలని పిఎఫ్ ఏపీ జి ఎల్ ఐ లోన్స్ క్లోజర్స్ పార్క్ డి ఎ ఎరియర్స్ సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు యుటిఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షులు బి కనకారావు ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం పూర్ణచంద్రరావు, అవనిగడ్డ మండల శాఖ ప్రధాన కార్యదర్శి కే జీవేందర్రావు, మోపిదేవి మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎన్ స్వామి, యుటిఎఫ్ నాయకులు సింహాద్రి శ్రీనివాసరావు, కే నాగార్జున, పీవీ ఆంజనేయులు, బడే దాశరధి, కొండవీటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సేవ్ వాటర్, సేవ్ లైఫ్ అంటూ యువకుడి సైకిల్ యాత్ర

జగ్గయ్య పేట: పట్టణం లోని తపోవన్ స్కూల్ నందు విద్యార్థుల తోను, మండ లంలోని చిల్లకల్లు హైవే పై గల కోనసీమ రుచులు భోజనం హోటల్ వద్ద మాట్లాడుతూ సేవ్ వాటర్, సేవ్ లైఫ్ అంటూ సైకిల్ తొక్కుకుంటూ సంపూర్ణ శుక్లా యువకుడు తారాసపడ్డాడు. వివరాలలోకి వెళ్ళితే సంపూర్ణ శుక్లా అనే వ్యక్తి ఆకాశ్ వాణి రేడియో జాకీగా పని చేస్తూ దానిని వదిలి తాగునీరు లేకపోతే మనిషి మనుగడ లేదని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే ఉద్దేశంతో 3 ఆగస్టు 2023న అహ్మదాబాద్ నుండి ఈ సైకిల్ యాత్ర ప్రారంభించినట్లు సంపూర్ణ శుక్లా తెలియజేశారు. ఈ యాత్ర ద్వారా భారత దేశంలోని సుమారు ఒక్క కోటి మంది ప్రజలకు తాగునీటిపై అవగాహన కల్పించే ఉద్దేశంతో రెండు సంవత్సరాల పాటు ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్నాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో 5,314 కిలోమీటర్ల దూరం ఈ యాత్ర పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

సీనియర్ నేషనల్ ఆర్బిటర్‌గా చెస్ కోచ్ సుమన్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : త్రివేణి ఇంగ్లీషు మీడియం స్కూల్ చెస్ కోచ్, ఎం.సుమన్ సీని యర్ నేషనల్ ఆర్బిటర్‌గా ఉత్తీర్ణత సాధించాడని కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటనీ ఎన్.ఎం.ఫణికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం చెస్ అసోసియేషన్‌లో జరిగిన కార్యక్రమంలో సుమన్‌ను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16, 17 తేదీల్లో విజయనగరంలో జరిగిన సీనియర్ నేషనల్ చెస్ ఎగ్జామినేషన్‌లో సుమన్ అత్యంత ప్రతిభ కనపరిచాడని తెలిపారు. సుమన్‌గుడివాడ చెస్ అసోసియేషన్ మేనేజర్‌గా కూడా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గుడివాడ నుండి మొట్ట మొదటి సీనియర్ నేషనల్ చెస్ ఆర్బిటర్‌గా ఎంపికయ్యారని తెలిపారు. ఈసదర్భంగా స్కూల్ డైరెక్టర్ ఎన్.శంకర్, పలువరరు ఉపాధ్యాయులు సుమన్‌ను ఘనంగా సత్కరించారు. అలాగే ఆలిండియా చెస్ ఫెడరేషన్ వారు అందించిన సర్టిఫికెట్‌ను ఫణికుమార్ అందచేశారు.

3డి కాంక్రీట్ ప్రింటింగ్ మెషీన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కాంక్రీట్ పరికరాల తయారీలో అగ్రగామి సంస్థ అజాక్స్ ఇంజ నీరింగ్ సంస్థ సరి కొత్తగా 3డి కాంక్రీట్ ప్రిం టింగ్ టెక్నా లజీని ఆవిష్క రించి నట్లు సంస్థ మేనే జింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శుభబ్రత తెలిపారు. నగరంలోని సంస్థ శాఖ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల్లో 350 చదరపు మీటర్ల ఇంటిని నిర్మించడం ద్వారా సాంకేతికతను ప్రదర్శించినట్లు తెలిపారు. సంప్రదాయ నిర్మాణ పద్ధతులు సాదారణంగా ఇలాంటి ఇంటిని నిర్మించడానికి నెలల తరబడి చేస్తారన్నారు. అజాక్స్ 3డి కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ వేగవంతమైన నిర్మాణంతో పాటు పర్యావరణపరంగా స్థిరమైన ప్రత్యామ్నాయాలను అందించడం ద్వారా త్వరితగతిన వేగంతో నిర్మాణాన్ని అందిస్తుందన్నారు.

వైభవంగా శ్రీ భ్రమర బివిఎస్‌ఆర్ హోమ్స్

నూతన వెంచర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శ్రీ భ్రమర టౌన్‌షిప్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శ్రీ భ్రమర బి.వి.ఆర్.హోమ్స్ పేరుతో నూతన వెంచర్‌ను ప్రారంభించినట్లు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గల్లా రామచంద్రరావు మంగళవారం తెలిపారు. దర్శిలో అన్ని సౌకర్యాలతో నూతన వెంచర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే ఎనిమిది సంవత్సరాలలో 30 ప్రాజెక్టుల ద్వారా, 8 వేల కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చడమే కాకుండా స్థిరాస్తి ద్వారా ఆర్థిక భరోసా కల్పించినట్లు తెలిపారు. నూతన వెంచర్ బ్రోచర్ లాంచ్ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు బూచేపల్లి శివ ప్రసాద్, బాచిన చెంచు గరటయ్య ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ బ్రోచర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో అభివృద్ధి చెందుతున్న మునిసిపాలిటీ, దర్శి పట్టణంలో చేపట్టిన శ్రీ భ్రమర బి.వి.ఎస్.ఆర్.హోమ్స్ పచ్చని ప్రకృతి ఒడిలో, ప్రశాంత వాతావరణంలో, అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అందుబాటు బడ్జెట్‌లో లభించే 15 ఎకరాల డూప్లెక్స్ హౌసెస్ ప్రాజెక్టు, అత్యున్నత జీవనశైలికి అద్దం పడుతుందన్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించిన వారిలో సంస్థ డైరెక్టర్లు మారం చంద్ర శేఖర్, ఎం.ఎస్.రాజ, ఎం.పి.కె. లక్ష్మీపతిరాజు, యడ్లపల్లి మురళీకృష్ణ, రావెల గోపాలకృష్ణ, చెన్నంశెట్టి సతీష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

బిస్క్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బిస్కట్, బేకరీ బ్రాండ్లలో అగ్రగామిగా ఉన్న బిస్క్ ఫార్మ్ సంస్థ నూతన బిస్కట్లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఇన్‌ఛార్జి ఎస్.రామమోహన్ తెలిపారు. నగరంలోని బిస్క్ ఫార్మ్ సంస్థ కార్యాలయంలో మంగళవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిస్క్ సంస్థ నాలుగు వేరియంట్లలో రుచికరమైన కరకరలాడే కాల్చిన టోస్ట్‌ను అందిస్తుందన్నారు. టీ టైమ్ సంస్థ భాగస్వామిగా కూడా బిస్క్ సంస్థ ఉందని తెలిపారు. బిస్క్ ఫార్మా నూనత బిస్కట్లు ఇతర ఉత్పత్తులను ప్రజలకు విస్తృత స్థాయిలో తెలియచేసేందుకు సంస్థ బ్రాండ్ అంబాసిడర్‌గా రష్మిను నియమించినట్లు తెలిపారు. రానున్న కాలంలో మంచి రుచికరమైన బిస్కట్లను అందించే విధంగా ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు.

పళ్లాలు, గరిట్లతో అంగన్వాడీల నిరసన

సమ్మె మరింత ఉధృతం

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్వాడీ వర్కర్ల సమ్మె మరింత ఉధృతమైంది. మంగళవారం విజయవాడ ధర్నా చౌక్‌లో అంగన్వాడీలు పళ్ళాలు, గరిట్లతో మోత మోగించి ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీల సమ్మె మంగళవారం 15వ రోజుకు చేరుకుంది. ధర్నా చౌక్‌లో ఆందోళన శిబిరం వద్దకు ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబురావు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే.సుబ్బారావమ్మ, ఇతర నేతలు సుప్రజ, గజలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ 15 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం పేద మహిళా కార్మికుల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తెలుపుతోందన్నారు. **మైలవరం :** ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 15వ రోజు మంగళవారం పొర్లు దండాలు పెట్టి అంగన్వాడీలు తమ నిరసన వ్యక్తం చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.గంగరాజు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. తహశీల్దార్‌కు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పత్తిపాటి జ్యోతి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. **నందిగామ :** కనీస వేతనాలు పెంచాలని గత పదహారు రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్‌కు నందిగామలో మంగళవారం నందిగామ మండలం ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. సిఐటియు నాయకులు గోపాల్, ఆశా వర్కర్ల నాయకులు తిరమలదేవి నాయకత్వం వహించారు. ఆశా వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని తహశీల్దారు నరసింహారావు కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. ఆశ వర్కర్స్ యూనియన్ నందిగామ మండల కార్యదర్శులు తిరుమల దేవి, నాగమణి పాల్గొన్నారు. **తిరువూరు :** అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తిరువూరు

నందిగామలో ఆశా వర్కర్లు వినతి

విజయవాడ

తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో చేస్తున్న ధర్నాకు సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు, విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన్ కేంద్రం కన్వీనర్ బి.అర్.తులసీరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్య దర్శి మేకల నాగేంద్రప్రసాద్, సీని యర్ నాయ కులు ఎస్ వి భద్రం, సిఐటియు మండల కార్యదర్శి బి వెంకటేశ్వరరావు ఆకుల రవి సిపిఎం పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** అంగన్వాడీల సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని, ఆశ వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని, సెలవులు, గ్రూప్ ఇన్సూరెన్స్, సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్ లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని తాహాసిల్దార్ కార్యాలయంలో తాహాసిల్దార్ ఎం సూర్యారావుకు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోటా కళ్యాణ్ ఎన్టీఆర్ జిల్లా డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం కుటుంబరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ కమల, ప్రజాసంఘాల నాయకులు కోట కృష్ణ, జె వెంకటరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాము పాల్గొన్నారు. **విజయవాడ అర్బన్ :** అంగన్‌వాడీ , ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు విజయవాడ తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాహసిల్ధార్ శీలం సురేష్ రెడ్డికి మంగళవారం సాయంత్రం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా తూర్పు నగర అధ్యక్షులు వి.బి.రాజు మాట్లాడుతూ అంగన్‌వాడీ సమ్మె 14 రోజులకు చేరుకుంటుందని అంగన్‌వాడీ సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని, సంబంధం లేని పని చేయించరాదని, వీక్ ఆఫ్‌లు ఇవ్వాలని, ఏకారణంతో మరణించిన ఆశాలకు రూ.10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలన్నారు.

మైలవరంలో

నందిగామలో

తిరువూరులో

జగ్గయ్యపేటలో

విజయవాడ తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో

వినతిపత్రం అందచేసిన వారిలో ఆశ వర్కర్స్ యూనియన్స్ విజయవాడ తూర్పు సిటీ కోశాధికారి పి.లక్ష్మీ, ఆఫీస్ బేరర్స్ పి.పద్మావతి, సుజాత, కళ్యాణి, జోత్స్న, ఇంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.